


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

సోమవారం | 07 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 08


## తీపి కేకుల్లో చేదు నిజం..
# బేకరీల్లో కల్తీ ?

**అపరిశుభ్ర వాతావరణంలో కేకులు, బన్నుల తయారీ..**

**ప్రజల ఆరోగ్యంతో చెలగాటం**

**ట్రేడ్ లైసెన్స్ లేకుండానే నిర్వహిస్తున్నారనే ఆరోపణలు..**

**అధికారుల పర్యవేక్షణ ఏదీ?**



**అక్షిత ప్రతినిధి, భూపాలపల్లి :** కేక్ అంటే పుట్టినరోజు వేడుకల్లో ఆనందాన్ని పంచే తీపి పదార్థం. కానీ అదే కేక్ అపరిశుభ్ర వాతావరణంలో తయారైతే.. ఆనందం కాస్తా అనారోగ్యానికి దారితీసే ప్రమాదం ఉంటుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాల అమలుపై ..మిగతా 2లో

## రూ.10 కోట్లతో
# త్రిమూర్తి క్షేత్ర శోభ



**ధర్మపురి క్షేత్రానికి మరింత హంగులు**

**పరిఢవిల్లనున్న ఆధ్యాత్మిక పరవళ్ళు**

**మరో చారిత్రక ఘట్టానికి శ్రీకారం**

**వందల ఏళ్ల తర్వాత ఆలయ పునర్ నిర్మాణం**

**ఉగ్ర నరసింహా ఆలయ పునర్ నిర్మాణానికి రూ.10 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ సర్కార్..**

**నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో భూమి పూజ..**



**జగిత్యాల, అక్షిత బ్యూరో:** జగిత్యాల జిల్లాలో దక్షణ కాశీగా పేరు గాంచిన ధర్మపురి లో వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ పునర్ నిర్మాణానికి వందల ఏళ్ల తరువాత అడుగులు ముందుకు పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ధర్మపురిలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్ నిర్మాణానికి రూ. 10 కోట్లు కేటాయించింది. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ధర్మపురి క్షేత్రంలోని ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించడంతో ధర్మపురి క్షేత్రంలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయం రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి ఆలయ అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేడు ధర్మపురిలో భూమి పూజ నిర్వహించి ఆలయ పునర్ నిర్మాణ పనులకు శ్రీకారం ..మిగతా 2లో

## గురువులే సమాజ
# భవిత నిర్మాణ శిల్పులు

**ప్రభుత్వ బడుల బలోపేతం చేసి నాణ్యమైన విద్య అందించాలి**

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





**జనగామ, అక్షిత బ్యూరో:** గురువులే సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే నిర్మాణ శిల్పులని, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జనగామ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో గురుపూజోత్సవం, జిల్లా స్థాయి ఉత్తమ ..మిగతా 2లో

# చదువుతోనే ఉజ్వల భవిత

**పటిష్టంగా విద్యా వ్యవస్థ**

**నాణ్యమైన ఉచిత విద్య**

**జవహర్ నవోదయ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**కోదాడ, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ పరిధిలోని ..మిగతా 2లో

# సజావుగా సర్ ప్రక్రియ

**పోలింగ్ కేంద్రాలను తనిఖీ**

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** సెప్టెంబర్ 5, 6, 12, 13వ తేదీల్లో నిర్వహిస్తున్న ఎస్.ఐ.ఆర్ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదివారం దేవరకద్ర నియోజకవర్గంలో అడ్డాకల్ మండలం శక్రాపూర్, మూసాపేట ..మిగతా 2లో

## చదువుతోనే ఉజ్వల భవిత

**మొదటి పేజీ తరువాయి...**

బాలాజీనగర్ లో 50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణ పనులు స్థానిక ఎమ్మెల్యే పద్మావతితో కలిసి పరిశీలించారు. పాఠశాల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ కు ఆదేశించారు. నిర్మాణ పనుల్లో రాజీ పడవద్దని నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్యను అందించే కార్యాచరణ లో భాగంగానే జవహర్ నవోదయ విద్యాలయాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అన్నారు. చిలుకూరులో గుట్ట ల్లో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సంక్షేమ పథకాల అమలు భాగంగా మధ్యాహ్న భోజనం తో పాటు ఉదయం బ్రేక్ ఫాస్ట్ అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యాచరణలో భాగంగా సూర్యాపేట జిల్లాలో 49 వేల మంది విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతంలో భాగంగా పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం విద్యా రంగంలో అగ్ర స్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, కోదాడ మున్సిపల్ ఛైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు, గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు,ఆర్డీఓ సూర్య నారాయణ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి కౌన్సిలర్ లు కందుల కోటేశ్వరరావు చైతన్య నాయక్ రామ్ శెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్ ఉన్నారు.

## గురువులే సమాజ భవిత నిర్మాణ శిల్పులు

**మొదటి పేజీ తరువాయి...**

ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు.

**ఘనంగా గురుపూజోత్సవం**

కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి సందీప్ కుమార్ ఝా, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి, ఘనపూర్ (స్టేషన్) మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబులతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**నిరంతర అభ్యాసంతోనే మెరుగైన బోధన**

ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం గొప్ప సంప్రదాయ మన్నారు. తత్వవేత్తగా, ప్రొఫెసర్‌గా, భారత రాష్ట్రపతిగా రాధాకృష్ణన్ దేశానికి విశిష్ట సేవలందించారని కొనియాడారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలంటే ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన బోధన అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన బోధనా పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలోకి వెళ్లే ముందు తగిన సన్నద్ధతతో ఉండాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, మెరుగైన మౌలిక వసతులు, ఆంగ్ల మాధ్యమ బోధన అందుబాటులో ఉన్నప్పటికీ తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలను ఎందుకు ఆశ్రయిస్తున్నారనే అంశంపై ఆత్మపరిశీలన అవసరమన్నారు. ప్రధానోపాధ్యాయుడి నాయకత్వంతో పాఠశాల వాతావరణంలో మార్పు తీసుకురావచ్చని, విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచవచ్చని పేర్కొన్నారు.

విద్యా ప్రమాణాల్లో అసమానతలు సామాజిక, ఆర్థిక అసమానతలకు దారితీస్తాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులను మాదక ద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాల నుంచి రక్షించడంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తాను గతంలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే, 1999 నుంచి 2001 వరకు విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పదో తరగతి ఫలితాల్లో వరుసగా మూడు సంవత్సరాలు రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు.

# రూ.10 కోట్లతో త్రిమూర్తి క్షేత్ర శోభ

**మొదటి పేజీ తరువాయి...**

చూడుతున్నారు.



**ధర్మపురి ఆలయ చరిత్ర..**

తెలంగాణలోని ప్రసిద్ధ నవనారసింహ క్షేత్రాలలో ఒకటైన ధర్మపురి శ్రీ యోగనంద లక్ష్మీనరసింహస్వామి వారి క్షేత్రం అత్యంత చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతకు నిలయంగా పేరు ఉన్నది. పూర్వం 'ధర్మవర్మ' అనే మహారాజు ఈ ప్రాంతాన్ని పరిపాలించడం వలన 'ధర్మపురి' అనే పేరు వచ్చిందని చరిత్రకారులు చెబుతున్నారు. క్రీ.శ. 850-- -928 కాలం నాటి కంటే ముందుది గా భావించే ఈ ఆలయం, 1422ఠ-1436 మధ్య బహమనీ సుల్తానుల దండయాత్రలలో ధ్వంసమైనట్లు చరిత్ర కారులు చెబుతున్నారు. 17వ శతాబ్దంలో తిరిగి ఆలయం పునరుద్ధరించబడినట్లు ఇక్కడ లభించిన శాసనాల ద్వార తెలుస్తుంది. ప్రధాన దైవమైన శ్రీ యోగనంద లక్ష్మీనరసింహస్వామి వారు సాలగ్రామ శిలగా వెలసి ఉన్నారు.

**దక్షిణకాశీగా..త్రిమూర్తి క్షేత్రంగా ఖ్యాతి..**

గోదావరి నది ఈ క్షేత్రానికి ఆనుకుని దక్షిణ వాహినిగా ప్రవహిస్తుండటంతో ధర్మపురి 'దక్షిణకాశీ'గా, 'తీర్థరాజముగా' మరియు 'హరిహర క్షేత్రముగా' ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంగణంలో బ్రహ్మదేవుడు, విష్ణు స్వరూపుడైన నరసింహస్వామి, శ్రీ రామలింగేశ్వరస్వామి కొలువు దీరి ఉండటంతో ఇది 'త్రిమూర్తి క్షేత్రం'గా పిలువబడుతోంది. అంతే కాకుండా, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ శ్రీ యమ ధర్మరాజు ఆలయం కూడా ఉండటం విశేషం. "ధర్మపురికి వచ్చిన వారికి యమపురి ఉండదు" అనే ప్రగాఢ నమ్మకం భక్తులలో ఉంది.

**ప్రత్యేకతలు మరియు విశ్వాసాలు**

వేదాలు, సంస్కృతి, సంగీతం, సాహిత్యం, కవిత్వానికి ధర్మపురి పుట్టినిల్లుగా విరజిల్లుతోంది. ఇక్కడ గోదావరి నదిలో బ్రహ్మగుండం, సత్యవతి గుండం, యమగుండం, పాలగుండం, చక్రగుండం అనే పుణ్య గుండాలు ఉన్నాయి.

దత్తాత్రేయ పురాణం ప్రకారం.. దక్షిణ వాహినిగా ప్రవహించే గోదావరిలో మూడు పర్యాయాలు స్నానమాచరించి స్వామి వారిని దర్శిస్తే, మూడు జన్మల పాపాలు తొలగి పోతాయని భక్తుల విశ్వాసం. పామునే పతిగా పొందిన సత్యవతీదేవి ఎన్నో క్షేత్రాలు తిరిగినప్పటికీ ఫలితం లేక, ధర్మపురిని సందర్శించి గోదావరిలో స్నానం ఆచరించగా సర్పరూపం తొలగి సుందర పురుష రూపం పొందినట్లు స్థల పురాణం చెబుతోంది.

**రూ.10 కోట్లతో అభివృద్ధి..**

ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం ఉన్న ఉగ్ర నరసింహ ఆలయం 990 స్క్వేర్ ఫీట్ల వెడల్పులో ఉండడంతో రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఆలయాన్ని విస్తరించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మరో వందేళ్ల వరకు వచ్చే భక్తుల సంఖ్యకు తగ్గట్టుగా ఆలయాన్ని తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రముఖ స్తపతుల ద్వారా ఆగమ శాస్త్ర ప్రకారం పునర్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఆలయ పునర్ నిర్మాణం కోరకు ఇప్పటికే ధర్మపురిలో వేద బ్రాహ్మణులు, అగ్రహారం పెద్దలతో పాటు ప్రజల అభిప్రాయాలు సేకరించారు. ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం పూర్తి అయితే ధర్మపురి క్షేత్రానికి మరింత శోభ రానున్నది.

**నేడు భూమి పూజ..**

రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో ధర్మపురిలో మరో చారిత్రక ఘట్టానికి తెరలేవనున్నది.

ధర్మపురిలోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణ పనుల భూమి పూజ కార్యక్రమం సోమవారం తెల్లవారు జామున 2 గంటల 48 నిమిషాలకు వేద పండితులు ముహూర్తం ఖరారు చేశారు. భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు హాజరు కానున్నారు.

## తీపి కేకుల్లో చేదు నిజం.. బేకరీల్లో కల్తీ ?

**మొదటి పేజీ తరువాయి...**

తాజాగా వెలుగులోకి వస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీలో ఇళ్ల మధ్య ఓ ఇంట్లోనే గత కొంతకాలంగా కేకులు, బన్నులు తదితర ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రత్యేకంగా బేకరీ పేరు కూడా లేకుండా నేరుగా అక్కడి నుంచే కేకులు కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారని సమాచారం. ఈ క్రమంలో శుక్రవారం అక్కడ కొనుగోలు చేసిన కేక్‌ను కొంతమంది యువకులు తినగా అది పాడైపోయినట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లగా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని వారు ఆరోపించారు. దీంతో అసలు అక్కడ ఆహార పదార్థాలు ఏ పరిస్థితుల్లో తయారవుతున్నాయో పరిశీలించగా విస్తుపోయే పరిస్థితులు కనిపించాయని స్థానికులు చెబుతున్నారు.

కేకులు, బన్నులు తయారు చేసే ప్రదేశంలో పరిశుభ్రత కనిపించకపోవడం, ఆహార పదార్థాలను నిల్వ చేసే ఫ్రిజ్‌లు సైతం శుభ్రతకు దూరంగా ఉన్నట్లు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజలకు నేరుగా విక్రయించే ఆహార పదార్థాల తయారీలో కనీస పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఇళ్ల మధ్యే తయారీ కేంద్రం.. అధికారుల దృష్టికి రాలేదా?**

ఇళ్ల మధ్య, ఇరుకైన సందులోనే ఆహార పదార్థాల తయారీ కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సదరు కేంద్రానికి ఎలాంటి బేకరీ పేరు కనిపించకపోవడంతో పాటు, కనీసం ట్రేడ్ లైసెన్స్ కూడా లేకుండానే వ్యాపారం నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ అంశాలపై అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.మరోవైపు ఇళ్ల మధ్యలోనే తయారీ యూనిట్ నిర్వహిస్తుండటంతో భద్రతా ప్రమాణాలపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనుకోని అగ్ని ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## సజావుగా సర్ ప్రక్రియ

**మొదటి పేజీ తరువాయి...**

మండలం జనంపేట, భూత్పూర్ మండలం పోతుగుట్ట తండాలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. అడ్డాకల్ మండలం శక్రాపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 103, 104లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, అక్కడ చేపట్టిన ఏర్పాట్లతో పాటు కొనసాగుతున్న ఎన్నికల సంబంధిత కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మూసాపేట మండలం జనంపేట గ్రామంలోని పోలింగ్ కేంద్రాలు 81, 82, 83, 84లను పరిశీలించారు. ఓటర్ల జాబితాకు సంబంధించిన పనులను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఓటరుకు అవసరమైన సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూత్పూర్ మండలం పోతుగుట్ట తండాలోని పోలింగ్ కేంద్రం 24ను కూడా అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, ఎన్నికల సంబంధిత పనుల పురోగతిని సమీక్షించారు. ఓటర్ల జాబితా పనుల్లో ఎలాంటి లోపాలకు తావులేకుండా నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీల్లో సంబంధిత మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు/ఏఈఆర్ఓలు, ఆర్ఐలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు, జీపీఓలు, పీఎస్‌లు, సర్పంచ్‌లు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి...

**పల్లెల్లో పారిశుద్ధ్యం అధ్వానం..**
**18 నెలలుగా కార్మికులకు వేతనాలేవీ?...**

**ఆటో డ్రైవర్లకు ఏటా**
**రూ.12 వేల హామీ ఏమైంది?**



**లోకేశ్వరం, సెప్టెంబర్ 6 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నాయకులు విమర్శించారు. పారిశుద్ధ్య కార్మికులకు 18 నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.



బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ సభ్యుడు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యాంసుందర్, మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ఆటో డ్రైవర్లకు ఏటా రూ. 12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం విస్మరించిందన్నారు. హామీలను నమ్మిన ప్రజలతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు.

**పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి**

గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిన్నారావు, మాజీ ఎంపీటీసీ సాయన్న, మాజీ సర్పంచ్ దిగంబర్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్, వినీత్, అనిల్, ప్రవీణ్, సాయన్న, ప్రకాష్, దేవేందర్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు...

### వినాయక చవితి వేడుకల్లో ఎలాంటి అల్లర్లు జరగకూడదని
# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన మంథని సీఐ బుద్ధ స్వామి

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి:** మంథని, 06.09.2026: రాబోయే వినాయక చవితి (14.09.2026) సందర్భంగా ఎలాంటి అనర్థాలు జరగకుండా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు / హిస్టరీ షీటర్లకు మంథని పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించినారు.

పండుగ సందర్భంగా నేరాలు, విరోధాలు, బలవంతపు చందా వసూళ్లు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా ఏర్పరచడం వంటి పనులు చేయవద్దని కఠినంగా



హెచ్చరించడం జరిగింది. స్టేషన్ పరిధి విడిచి వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద సమాచారం వెంటనే తెలపాలని సూచించారు. ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పండుగ బందోబస్తు నిమిత్తం బీట్ చెకింగ్, నైట్ రౌండ్స్, ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. ప్రజలు పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే మంథని పోలీసులను సంప్రదించాలని సీఐ బుద్ధ స్వామి, ఎస్సై సందీప్ రౌడీ షీటర్లకు తెలియజేసినారు.

# 'వెలుగుల దాత' పూదరి దత్తాగౌడ్‌కు ఘన సత్కారం

**ఉత్తమ ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్' అవార్డు సొంతం..**

**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి:** పెద్దపల్లి:మానవత్వమే పరమావధిగా,పేద ప్రజల కళ్లల్లో ఆనంద వెలుగులు నింపడమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్న ప్రముఖ సామాజిక వేత్త, లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ చైర్మన్ పూదరి దత్తాగౌడ్ ను అత్యుత్తమ పురస్కారం వరించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది పేదలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ చూపునిచ్చిన ఆయన అసమాన సామాజిక సేవలను గుర్తించి, లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320+ ఆయనకు ప్రతిష్టాత్మకమైన 'ఉత్తమ ఐ క్యాంప్స్ డిస్ట్రిక్ట్




కమిటీ చైర్మన్' అవార్డును ప్రకటించింది. ఆదివారం రామగుండంలోని ఆర్.ఆర్ గార్డెన్స్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి,అవార్డును అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ, ఆపన్నులకు అండగా నిలుస్తూ సమాజ సేవలో తనదైన చెరగని ముద్ర వేసిన దత్తాగౌడ్ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ పురస్కారం ఆయన సుదీర్ఘ సేవా ప్రస్థానానికి దక్కిన తగిన గుర్తింపు అని,భవిష్యత్తులో ఆయన మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ వేడుకలో లయన్స్ ప్రముఖులు సింహారాజు కోదండరాములు,దీపక్ భట్టాచార్య,మోర భద్రేశం, ఊదరి చంద్రమోహన్,కట్కూరి సత్యనారాయణ, బుద్దార్తి సతీష్ కుమార్,వంగల రవీందర్ తదితరులు పాల్గొని దత్తాగౌడ్‌కు హృదయపూర్వక సేవాభినందనలు తెలియజేశారు.

### నీర్నేముల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్‌రెడ్డి సతీమణి కందిమల్ల ప్రేమలత మృతదేహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం నివాళులు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండలం నీర్నేముల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్‌రెడ్డి సతీమణి కందిమల్ల ప్రేమలత అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయులకు జంగా రాఘవరెడ్డి పరామర్శ



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం,ఉనికిచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె నేపాల్ రెడ్డి ఇటీవల బైక్ ప్రమాదానికి గురై చికిత్స అనంతరం స్వగృహానికి చేరుకున్న సందర్భంగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి . నేపాల్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కష్ట సమయంలో వారికి, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆత్మీయతకు, మానవతా విలువలకు ప్రతిరూపంగా నిలిచే రాఘవరెడ్డి పరామర్శ కుటుంబ సభ్యులకు ఎంతో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కలిగించింది. పల్లె నేపాల్ రెడ్డి త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# నేషనల్ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

**కాజీపేట ట్రాఫిక్ పోలీస్ ఇన్ స్పెక్టర్ పి వెంకన్న**



**కాజిపేట్, అక్షిత న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ , మైనర్ డ్రైవింగ్ కేస్ లలో వాహనం సీజ్ చేయబడితే ఈ నేల తేదీ. 07 సోమవారం నుండి తేదీ. 12 శనివారం రోజు వరకు హనుమకొండ సెకండ్ క్లాస్ కోర్టులో "నేషనల్ లోక్ అదాలత్ "లో హాజరై కేసు క్లోజ్ చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వారి ఆధార్ కార్డు జిరాక్స్ వెహికల్ డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్ కేసు ఉన్నవారు ఆధార్ కార్డు, లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న రశీదు, మైనర్ డ్రైవింగ్ కేసులో బర్త్ సర్టిఫికెట్ లేదా ఎస్ఎస్సి మెమో సమర్పించి తక్కువ జరిమానాతో కేసు క్లోజ్ చేసుకోవచ్చని సూచించారు.

**వాహనదారులకు పోలీసుల విజ్ఞప్తి :**

2020 నుండి 2024 మధ్యలో ద్విచక్ర వాహనాలు డ్రంకెన్ డ్రైవ్, విత్‌ఔట్ డ్రైవింగ్ లైసెన్సు కేసు, పెండింగ్ చలాన్ కేసులో,ఇతర ఏదైనా కారణం తో కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారికి పట్టుబడి, అట్టి వాహనం ట్రాఫిక్ పోలీస్ వారి అధీనంలో ఉన్నచో, అట్టి వాహనం కి సంబంధిచిన సరియగు పత్రాలు తీసుకొని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి వచ్చి వాహనాన్ని తీసుకొని వెళ్లగలరని,ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### నెక్కొండ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:** నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా, వసతి సౌకర్యాలను పరిశీలించారు.





కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు జరుగుతున్న బోధన, వారి అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు చదువుతున్న విషయాలు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పాఠశాల, జూనియర్ కళాశాల నిర్వహణకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులతో సమీక్షించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.

ఈ సందర్శన లో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డిటిడివో నారాయణ రెడ్డి, తహసిల్దార్ ఎంపీడీవో , నెక్కొండ తహసిల్దార్ రాజ్ కుమార్ హమీద్, సంబంధిత ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ..

### 123 మంది లబ్ధిదారులకు రూ.32.40 లక్షల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన 123 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.32,40,000/- విలువైన సీఎం సహాయనిధి చెక్కులను బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనారోగ్యంతో చికిత్స పొందిన కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నాయిని తెలిపారు.

## విధులు నిర్వహిస్తున్న కండక్టర్ అస్వస్థతకు గురై బస్సులోనే పడిపోయిన స్థితి

### ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో తప్పిన ప్రాణాపాయం



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ అనిత ఆదివారం అస్వస్థతకు గురై బస్సులోనే పడిపోయారు. దేవరకొండకు వెళ్లి తిరిగి కల్వకుర్తికి వస్తుండగా చారకొండ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది ఆర్టీసీ కండక్టర్ ఒక్కసారిగా అస్వస్థతకు గురై కిందపడిపోవడాన్ని గమనించిన ప్రయాణికులు వెంటనే డ్రైవర్‌ను అప్రమత్తం చేశారు.దీంతో డ్రైవర్ బస్సునుహోనేరుగా కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రక్తపోటు తక్కువ కావడంతోనే ఆమె అస్వస్థతకు గురైనట్లు ప్రయాణికులు తెలిపారు.ఆసుపత్రిలో వైద్యులు ఆమెకు చికిత్స అందించారు. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది లేదని వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## కోలూరు అభివృద్ధికి సర్పంచ్ మాధవరావు చొరవ

### సొంత నిధులతో రహదారి మరమ్మతులు.. తాగునీరు, విద్యుత్ సమస్యలకు పరిష్కారం



**నిర్మల్ అక్షిత బ్యూరో, సెప్టెంబర్ 6:** కోలూరు గ్రామాభివృద్ధికి సర్పంచ్ బోడుకే మాధవరావు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. 2025 గ్రామపంచాయతీ ఎన్నికల్లో సుమారు 1600 మంది ఓటర్లలో 678 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన ఆయన.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రత్యేక అధికారి పాలన సమయంలో దెబ్బతిన్న కోలూరు--మొగిలితండా, కోలూరు--తానూర్ రహదారులకు సుమారు రూ.8 లక్షల సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. తాగునీటి కొరత ఏర్పడినప్పుడు 15 రోజుల పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయించడంతో పాటు విద్యుత్ అంతరాయాల సమయంలో జనరేటర్ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ సహకారంతో గ్రామంలో సీసీ రోడ్లకు రూ.33 లక్షలు, పాఠశాలల అభివృద్ధికి రూ.15 లక్షలు, వీవో భవనానికి రూ.10 లక్షలు, షెడ్ నిర్మాణానికి రూ.13 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. 95 విద్యుత్ స్తంభాలకు కొత్త లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించారు. ఇందిరమ్మ ఇళ్లు, సీఎం రిలీఫ్ ఫండ్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, స్మార్ట్ రేషన్ కార్డులు, చేయూత పెన్షన్ల ద్వారా అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపట్టారు. 'బడిబాట'లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ శీలాబాయి, వార్డు సభ్యులు రషీద్, మోహన్, అశోక్, సుధాకర్‌తో పాటు గ్రామ నాయకులు సహకరిస్తున్నారు. ముఖ్యంగా వార్డు సభ్యుడు రషీద్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్తూ అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అవుతున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు.

## నీ బ్రతుకంతా బిచ్చం అడుక్కోవడమే

### ఎమ్మెల్యే కవ్వంపల్లి పై మాజీ ఎమ్మెల్యే రసమయి ఫైర్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** మానకొండూర్ రాజకీయాల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మధ్య మాటల యుద్ధం ముదురుతోంది . ఇటీవల రసమయి ని ఉద్దేశించి తీవ్ర స్థాయిలో విమర్శలు,హెచ్చరికలు చేశారు . వ్యక్తి గత విమర్శలకు దిగుతూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి .నేను డాక్టర్ ని ని బ్రతుకేంటి , నీ బ్రతుకంతా ఎగురుడు దూకుడే నువ్వో బోడి టీచర్ అంటూ, నిన్ను తరిమితే బొక్కలు కూడా మిగలవంటు తీవ్ర పదజాలం తో హెచ్చరించిన సంగతి తెలిసిందే .దింతో మానకొండూర్ లో రాజకీయం రోజు రోజుకి మరింత పెరుగుతుంది .ఇప్పటికి ఇరువర్గాల మధ్య కొనసాగుతున్న రాజకీయ విమర్శలు తార స్థాయికి చేరుకుంటున్నాయి . ఇదిలా ఉంటె రసమయిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల కు రసమయి స్పందిస్తూ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రసమయి బాలకిషన్ మాట్లాడుతూ . తానేం తక్కువ కాదంటూ విమర్శలకు ప్రతి విమర్శలు చేస్తూ ధ్వజమెత్తారు .మున్సిపాలిటీ లో ని తల్లితండ్రులు పని చేసి సాది నిన్ను డాక్టర్ ని చేస్తే నీ మాట్లాడే పదజాలం ఎంత గొప్పగా ఉండాలని అన్నారు .నిన్ను డాక్టర్ ని చేసిన నీ తల్లిదండ్రులను గౌరవించకుండా ,వాళ్లకు కనీసం తిండి కూడా పెట్టడం లేదని విమర్శించారు నీ చరిత్ర ఏంటో అందరికి తెలుసునన్నారు .నేను డాక్టర్ ని నాకు ఐదు వందలు ,వెయ్యి ఇస్తారు అన్న నీ మాటల తో నీ బిచ్చపు బ్రతుకు ఏందో తెలిసి పోయింది అన్నారు .పనికోసం నిదగ్గరికి వచ్చే వాళ్ళ దగ్గర పనికో వెయ్యి , ఐదు వందలు ఆశించడమే నీ పని అన్నారు ఇకనైనా చౌక బారు మాటలు మాట్లాడడం మానుకొని ప్రజా శ్రేయస్సు కోసం పని చేయాలనీ హితవు పలికారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం



### పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
### నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్,ఆపదలో సహాయానికి రా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ "కొలగాని శ్రీనివాస్" హాజరయ్యారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా ఆసరా ఫౌండేషన్ నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను అభినందించారు. మొక్కలు నాటడం, పచ్చదనం-- పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, ఓటరు అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై యువతకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ సంస్థ సమాజ సేవలో ముందుకు సాగడం అభినందనీయమన్నారు.ముఖ్యంగా ఆపదలో ఉన్న వారికి రక్తదానం ద్వారా సహాయం అందించడంలో ఆసరా ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మేయర్ కొనియాడారు. సేవా కార్యక్రమాలను ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలిరాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఆసరా ఫౌండేషన్ రూపొందించిన "మట్టి వినాయకుడిని పూజిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" వాల్ పోస్టర్‌ను మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలందరూ వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

మట్టి వినాయక విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోతాయని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో పోలిస్తే పర్యావరణంపై ప్రతికూల ప్రభావం తక్కువగా ఉంటుందని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇంటివద్దనే మట్టి వినాయక విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేసుకుని, అనంతరం ఆ మట్టిని పూల మొక్కలు, మొక్కల పెంపకానికి వినియోగించుకోవచ్చనిప్రజలకు సూచించారు.

వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, "మట్టి వినాయకుడు -- పర్యావరణానికి మేలు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని మేయర్ కోరారు.

ఈ కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, సంస్థ సభ్యులు కె. ప్రవీణ్, జి. తిరుపతి, ఎం. రవి చందర్, వి. అద్వైత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులి నాగారంలో అంబేడ్కర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కర్ర పూజ కార్యక్రమం



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కర్ర పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈనెల 14వ తేదీన వినాయక చవితి సందర్భంగా.. ఏర్పాట్లు ఘనంగా అంబేద్కర్ సంఘం నాయకులు గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ఈ యొక్క కార్యక్రమంలో గత సంవత్సరం లడ్డు గ్రహీత మంగమూరి బాలమణి కిష్టయ్య కుమారుడు భానుచందర్ అంబేద్కర్ కాలనీ అధ్యక్షుడు బూర్గుల నవీన్ కుమార్, గణేష్ కమిటీ అధ్యక్షులు తోట్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు దార నందు, కమిటీ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్, గాజులపల్లి రాజు, దార నరేష్, కావలి ఆనంద్, దప్పు ప్రశాంత్, కావలి కళ్యాణ్, తలారి నవీన్, మహేశ్వరం శ్రీధర్, దార రాఘవేందర్, దప్పు పవన్ దార సురేష్, ఈయొక్క కర్ర పూజ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని బిఆర్ఎస్ నాయకుల ఆటో ర్యాలీ

### 1000 రోజుల పాలన గడిచినా ఆటో డ్రైవర్లకు అందని జీవనభృతి



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల అయిన వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో నిరసనగా సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మేడ్చల్, కిష్టాపూర్ – పూడూర్ డివిజన్లలోని రహదారులపై ఆటో డ్రైవర్లతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆటో ర్యాలీ నిర్వహించారు. బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో సుమారు 80 ఆటో లతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 1000 రోజులు గడిచినా ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.12 వేల జీవనభృతి అందజేస్తామని, సామాజిక భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తుడుం గణేష్, నాయకులు సందీప్ గౌడ్, నాగరాజు, సుశాంత్ రెడ్డి, వెంకటేష్, రాజకుమార్, రఘుపతి రెడ్డి, శైలేందర్, మహేష్, టి పి ఎస్ కే యు వి శివసేన ఆటో యూనియన్ సత్యనారాయణ గౌడ్, రాజు, శ్రీధర్, శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, మహేష్, సాయి, శంకర్, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రసమయి అనుచిత వ్యాఖ్యలపై
# భగ్గుమన్న కాంగ్రెస్

### మానకొండూర్‌లో ధర్నా,రాస్తారోకో
### రసమయి దిష్టి బొమ్మ దహనం



**మానకొండూర్ అక్షిత న్యూస్:** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనుచిత వ్యాఖ్యలు చేయడానికి నిరసిస్తూ ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రసమయి దిష్టిబొమ్మను దహనం చేశారు. రాస్తారోకో వల్ల రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి దీంతో పోలీసులు జోక్యం చేసుకొని వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

ధర్నానంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యువ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం అశోక్, ఎస్టీ సెల్ నాయకుడు రేవెల్లి రాజలింగం మాట్లాడుతూ రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై రాజకీయ విమర్శలు చేయకుండా ఆయనపైన,ఆయన కుటుంబ సభ్యులపై విమర్శలు చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఎమ్మెల్యే స్వగ్రామం పచ్చునూరులో అక్రమంగా 20 ఎకరాల భూమి సంపాదించి వాటిలో ఫామ్ హౌస్ కడుతున్నారని రసమయి చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని వారు పేర్కొన్నారు. రసమయి బాలకిషన్ రాజకీయాల్లోకి రాకముందే 2006లో 14 ఎకరాల భూమి కలిగి ఉన్నారని వారు చెప్పారు. గ్రామంలో ప్రభుత్వ భూములు గాని ఇతరుల భూములను గాని ఇంచు మాత్రం కూడా ఆయన కబ్జాకు పాల్పడలేదని వారు స్పష్టం చేశారు. పచ్చునూరు భూములపై చేసిన ఆరోపణలు నిరూపించగలిగితే ఆ భూములను రసమయికి ధారాదత్తం చేస్తామని వారు స్పష్టం చేశారు. వాస్తవానికి అక్కడ ఎమ్మెల్యే సొంత ఖర్చుతో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు పడుకుంటే ఫార్మ్ హౌస్ గా చిత్రీకరించి దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. అలాగే 350 కోట్లతో మెడికల్ కాలేజీ నడుపుతున్నాడని చేసిన ఆరోపణలు కూడా పూర్తిగా అవాస్తవమని వారు పేర్కొన్నారు. నిరూపిస్తే రసమయికి ఆ మెడికల్ కాలేజీని అతని పేరిట రాసిస్తానని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన ప్రకటనను వారు ఈ సందర్భంగా ఉటం కించారు. అధికారం కోల్పోయాక రసమయి పిచ్చోడిగా మారి అసందర్భ ప్రేలాపనలు చేస్తున్నారని వారు విమర్శించారు. ఇకముందు ఎమ్మెల్యే కుటుంబం జోలికి వస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. చెరువుల్లోకి కొత్తనీరు వచ్చినపుడు గోంగ్రి కప్పలు అరుస్తున్న మాదిరిగా రసమయి పిచ్చి పిచ్చిగా అరుస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. గోచి గొంగడి వేసుకుని అడుక్కున్న చరిత్రను మరిచిపోయి రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని అడుకుంటున్నారంటూ ఆరోపణ చేయడాన్ని వారు తప్పుపట్టారు. ఆరోపణలు చేసేముందు వాస్తవ పరిస్థితులను నిర్ధారించుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికైనా రసమయి తన తీరు మార్చుకోవాలని లేకుంటే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు.

ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, ప్యాక్స్ రెంటాల లక్ష్మారెడ్డి, చైర్మన్లు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, మగ్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి, బుగ్ర శ్రీధర్, మ్యాడ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మాధవన్ జీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మొహబ్బత్‌నగర్ గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా: మాధవన్ జీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సెప్టెంబర్ 5న కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరి ప్రసాద్, కోఆర్డినేటర్ అమర్‌నాథ్, ప్రిన్సిపాళ్లు స్వాతి, శ్వేత పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా నర్సింగ్ విద్యలో జ్ఞానంతో పాటు సేవాభావం, క్రమశిక్షణ, మానవతా విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు వారు హృదయపూర్వక ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని డైరెక్టర్ హరి ప్రసాద్, కోఆర్డినేటర్ అమర్‌నాథ్, ప్రిన్సిపాళ్లు మరియు లెక్చరర్లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు తమ కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో నర్సింగ్ విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ శిరీష కృష్ణారెడ్డి



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంత ఇంటి కలను నెరవేర్చుకుంటున్నాయని అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ లాల్ గడి మలక్ పేట్ లోని కైరా పార్వతమ్మ –శంకరయ్య, తుర్కపల్లి లోని చీర్ల లక్ష్మి –మల్లేష్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాలతీమాధవ రెడ్డి లతో కలిసి చైర్ పర్సన్ శిరీష కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు కైరా గణేష్, గుర్కలా దీప సాయి కృష్ణ యాదవ్, సామల జశ్వంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా,అమరచింత మున్సిపాలిటీలో

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




**అమరచింత, అక్షిత ప్రతినిధి:** విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు, మండల ముఖ్య బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమరచింత పట్టణంలోని ప్రధాన పురవీధుల గుండా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యార్థులకు న్యాయం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వారికి ఎంతో కీలకమని అన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

విద్యార్థుల చదువుకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకుండా గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చిందని వారు గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మాత్రం విద్యార్థుల సమస్యల పట్ల ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. కళాశాలలకు ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోందని, ఫలితంగా పేద కుటుంబాల విద్యార్థులు చదువును కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ పార్టీ తరఫున మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. విద్యార్థుల విద్యకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించే వరకు విద్యార్థుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని మాజీ మీఖా,చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి,శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువజన నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...



## ఎస్ఆర్ఆర్ కళాశాల ఆవరణలో మినీ చెక్ డ్యామ్ మత్తడి

# ఆధునికీకరణ పనుల పరిశీలన



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** రూ. 3. 5 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో పనులు లీకేజీల సమస్యకు శాశ్వత పరిష్కారం -- బతుకమ్మ వేడుకలకు 4--5 డివిజన్ల ప్రజలకు అందుబాటులోకి నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల ఆవరణలో రూ. 3. 5 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపడుతున్న మినీ చెక్ డ్యామ్ మత్తడి ఆధునికీకరణ పనులను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పరిశీలించారు. ఇదివరకు మినీ చెక్ డ్యామ్ మత్తడికి లీకేజీలు ఉండడంతో నీరు నిల్వ ఉండకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డి మేయర్ కొలగాని శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను పరిశీలించిన మేయర్, ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ. 3. 5 లక్షలు కేటాయించి మత్తడి మరమ్మతులు, ఆధునికీకరణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మత్తడి ఆధునికీకరణ పనులు పూర్తయిన తర్వాత మినీ చెక్ డ్యామ్‌లో నీరు నిల్వ ఉండేలా చేయడంతో పాటు వర్షపు నీటిని సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల చైతన్యపురి మరియు పరిసర కాలనీల్లో భూగర్భ జలమట్టం పెరగడానికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే బతుకమ్మ పండుగ సందర్భంగా నాలుగు నుంచి ఐదు డివిజన్లకు చెందిన మహిళలు, ప్రజలు బతుకమ్మ వేడుకలు నిర్వహించుకునేందుకు ఈ ప్రాంతం అందుబాటులోకి వస్తుందని మేయర్ తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పండుగ వేడుకలకు అనువైన ప్రదేశంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మత్తడి ఆధునికీకరణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా బతుకమ్మ పండుగకు ముందే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. నగరంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

స్థానిక ప్రజల సమస్యలను గుర్తించి, కార్పొరేటర్ల సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని మేయర్ పేర్కొన్నారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డితో పాటు కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, మాసం గణేష్, గాదె శివరావు, కర్రి అనిల్, ఎన్నం ప్రకాష్, అధికారులు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడోసారి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు..
# ఐతా బాను ప్రసాద్‌కు ఘన సత్కారం

**కొడకొండ్ల మోడల్ స్కూల్ అభివృద్ధిలో విశేష కృషి.. బోధనతో పాటు పాఠశాల రూపురేఖలు మార్చిన ప్రిన్సిపాల్‌కు జిల్లా స్థాయి గుర్తింపు**



**జనగామ, అక్షిత ప్రతినిధి:** విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న కొడకొండ్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐతా బాను ప్రసాద్ మరో ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రదానం చేసింది. ముఖ్యంగా, ఆయనకు ఈ అవార్డు రావడం ఇది ఏడోసారి కావడం విశేషం.

జనగామ జిల్లా స్థాయిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంధీప్ కుమార్ ఝా చేతుల మీదుగా ఐతా బాను ప్రసాద్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. అలాగే మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి చేతుల మీదుగా కూడా ఆయనకు సత్కారం లభించింది.

**కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మోడల్ స్కూల్**

కొడకొండ్ల మోడల్ స్కూల్ అభివృద్ధిలో ఐతా బాను ప్రసాద్ ప్రత్యేక ముద్ర వేశారు. పాఠశాలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాల భవనానికి ఆధునిక రూపాన్ని తీసుకురావడంతో పాటు, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన కొన్ని పనులను సొంత ఖర్చులతో చేపట్టడం ఆయనకు విద్యార్థుల భవిష్యత్తుపై ఉన్న అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది. విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధికి కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నారు.

**జాతీయ, రాష్ట్ర స్థాయి కార్యక్రమాల నిర్వహణలో ప్రత్యేక గుర్తింపు**

జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలోనూ ఐతా బాను ప్రసాద్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా, ఘనంగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు.

ఆయన అందిస్తున్న బోధనా సేవలు, పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషి, విద్యార్థుల పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు స్థానిక తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని వారు పేర్కొంటున్నారు.

ఏడుసార్లు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం ఐతా బాను ప్రసాద్ విద్యా రంగంలో అందిస్తున్న సేవలకు లభించిన అరుదైన గుర్తింపుగా పలువురు అభివర్ణిస్తున్నారు. ఆయనకు అవార్డు లభించడంపై మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## టేకులసోమారంలో ఘనంగా జిట్టా బాలకృష్ణ రెడ్డి ద్వితీయ వర్ధంతి



**వలిగొండ/అక్షిత న్యూస్:** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, తెలంగాణకు మొట్టమొదటి ఫ్లోరైడ్ రహిత నీటిని అందించిన, సుజలదాత, వివేకానంద యువజన సంఘాల వారధి భువనగిరి ముద్దుబిడ్డ స్వర్గీయ బాలకృష్ణారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా టేకులసోమారం గ్రామంలో చేగూరి వంశీరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిట్ట బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి స్వామి, రవి,చేగూరి అజయ్ ,చేగూరి పరమేష్ సైదులు, నరగొని మురళి, నవీన్, జగన్, నవీన్, అనిల్, చరణ్, ఉదయ్, వేశాల భారత్, బన్నీ, చరణ్ , తదితరులు పాల్గొన్నారు...

## పులిగిల్ల ప్రభుత్వ పాఠశాలకు అరుదైనా గౌరవం

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 200 మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**యాదాద్రి జిల్లాకు గర్వకారణం**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఏ ఆధ్వర్యంలో – హైదరాబాద్ లోని 7 రీజియన్లు కలిసి – శోభా గార్డెన్స్, బోయిన్పల్లి,సికింద్రాబాద్ లో – “గురు వందనం – టీచర్స్ హానరింగ్ ప్రోగ్రామ్” ను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో – వివిధ జిల్లాల నుండి – విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న 200 మంది ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసి – ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గరికపాటి నరసింహ్మా రావు,మాజీ ఐ పి ఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, జిల్లా పరిషత్ హై స్కూల్ పులిగిల్ల ప్రధానోపాధ్యాయురాలు మోకరాల మాధవికి, కుంభం రూపరెడ్డి కి లయన్స్ క్లబ్ ప్రగతి తరపున ప్రత్యేక అవార్డులు లభించడం – జిల్లాకే గర్వకారణంగా నిలిచింది.వారి విద్యా రంగంలోని అంకితభావాన్ని, క్రమశిక్షణను, విద్యార్థుల పట్ల చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను గుర్తించి లయన్స్ క్లబ్ ప్రగతి అధ్యక్షులు లయన్ చిల్లా రాజశేఖర్ రెడ్డి వారి పేర్లను ప్రత్యేకంగా ప్రతిపాదించి ఈ సన్మానం అందేలా కృషి చేశారు.ఈ సందర్భంగా లయన్ చిల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ “గురువు లేని విద్య లేదు, గురువును గౌరవించని సమాజం ఎదగదు”. పులిగిల్ల ప్రాంతం నుండి ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయులను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడం చాలా సంతోషంగా ఉంది” అని అన్నారు.ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి అతిథిగా పాల్గొని ఉపాధ్యాయులను అభినందించారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, సమాజ నిర్మాణంలో వారి పాత్ర మరువలేనిదని ఆయన కొనియాడారు.అవార్డులు అందుకున్న మోకరాల మాధవి , రూపరెడ్డి తమకు ఈ గౌరవం కల్పించిన లయన్స్ క్లబ్ ప్రగతికి, లయన్ చిల్లా రాజశేఖర్ రెడ్డి కి వాకిటి రామ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన విద్యార్థుల గమ్యానికి
# ముధోల్ ఆశ్రమ పాఠశాల

**నాణ్యమైన విద్య.. ఆధునిక వసతులు.. ఉత్తమ ఫలితాలు**

**నిర్మల్ అక్షిత బ్యూరో, సెప్టెంబర్ 6:** పేద, గిరిజన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తోంది ముధోల్ ప్రభుత్వ బాయ్స్ ఆశ్రమ హైస్కూల్. విద్యతో పాటు వసతి సౌకర్యం, డిజిటల్ బోధన, ల్యాబ్‌లు, లైబ్రరీ, ఎన్‌సీసీ వంటి సౌకర్యాలతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల వేదికగా నిలుస్తోంది. 1973లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఈ ఆశ్రమ పాఠశాల గిరిజన విద్యార్థులకు విద్యా సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం పాఠశాల, హాస్టల్‌లో కలిపి సుమారు 268 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రతి ఏడాది పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తూ పాఠశాల ఖ్యాతిని నిలబెడుతున్నారు.

**డిజిటల్ బోధనతో ముందడుగు**

కాలానుగుణంగా విద్యా విధానాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు డిజిటల్ క్లాసుల ద్వారా బోధన అందిస్తున్నారు. కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ అందుబాటులో ఉండటంతో విద్యార్థుల్లో సాంకేతిక, శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందుతోంది. చదువుతో పాటు ఎన్‌సీసీ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి వంటి విలువలను విద్యార్థుల్లో




పెంపొందిస్తున్నారు.

**ఆశ్రమ పాఠశాల.. విజయాల బాట**

ఈ పాఠశాలలో చదివిన పలువురు విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో కొనసాగుతున్నారు. పూర్వ విద్యార్థి ఆర్. దేవిదాస్ ప్రస్తుతం నల్గొండ జిల్లాలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మరికొందరు వైద్యులు, ఉపాధ్యాయులు, ఇంజనీర్లు, పోలీసు, సైనికులు, ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలందిస్తున్నారు. కొందరు దేశ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారు.

**పేదరికం నుంచి ప్రిన్సిపాల్ స్థాయికి..**

పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యాయుడు ఎం. సూర్యాదాస్ సేవలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. పేద కుటుంబంలో జన్మించిన ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం పూర్తి చేసి, 1987లో గిరిజన హాస్టల్‌లో ఉపాధ్యాయుడిగా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు.

గిరిజన విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ వివిధ ప్రాంతాల్లో పనిచేసిన ఆయన 2012లో ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందారు. విద్యార్థుల చదువుతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్ లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించినట్లు పాఠశాల వర్గాలు పేర్కొంటున్నాయి.

**విద్యార్థులే లక్ష్యం.. అభివృద్ధే ధ్యేయం**

తాను పేద కుటుంబం నుంచి వచ్చి ప్రభుత్వ విద్యతో ఎదిగిన అనుభవాన్ని విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపయోగిస్తున్న సూర్యాదాస్.. ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అందుతున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు చదువులోనే కాకుండా వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. నాణ్యమైన విద్యకు ఆధునిక వసతులు తోడైతే పేద, గిరిజన విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ముధోల్ ప్రభుత్వ ఆశ్రమ హైస్కూల్ బాయ్స్ నిరూపిస్తోంది. పాఠశాల నుంచి వెలువడుతున్న ప్రతిభావంతులే అందుకు ప్రత్యక్ష నిదర్శనం.









## ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్, అక్షిత బ్యూరో:** త్రైమాసిక తనిఖీలో భాగంగా ఆదివారం ఎనుమాముల మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో అమలులో ఉన్న భద్రతా చర్యలు, నిర్వహణ ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలకు తావులేకుండా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తనిఖీ లో డియార్వో విజయలక్ష్మి , వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సోమిడీలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

### పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి

### డివిజన్ ప్రెసిడెంట్ పాలడుగుల ఆంజనేయులు




**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** కాజీపేట మండలం సోమిడి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న విష్ణువర్ధన్ రెడ్డికి ఆలయ నిర్వాహకులు, స్థానికులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి విష్ణువర్ధన్ రెడ్డి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ఆయన ఆకాంక్షించారు.

బోనాల పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంతో, ఆధ్యాత్మిక విశ్వాసాలతో ముడిపడి ఉన్న గొప్ప సాంప్రదాయ పండుగ అని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుతూ భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను నిర్వహించడం మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనానికి నిదర్శనమన్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లను ఆయన అభినందించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరిస్తున్న స్థానికులు, భక్తులు, ఆలయ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హెచ్ఆర్సీసిఐ 9వ వార్షికోత్సవం...




**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** మానవ హక్కుల పరిరక్షణ సంస్థ 9వ వార్షికోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ వడ్డేపల్లి నరసింహ, చౌటుప్పల్ డివిజన్ చైర్మన్ వడ్డేపల్లి శ్రీనివాస్, చౌటుప్పల్ డివిజన్ నాయకులు గడ్డం జలంధర్ ఆధ్వర్యంలో ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపించేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### సుందరపూర్ గ్రామం నుండి మహాలింగేశ్వర స్వామి ఆలయం వరకు మట్టి రోడ్డు ఏర్పాటు

### 5లక్షల సొంత నిధులతో మట్టిరోడ్డు ఏర్పటు పట్ల సంతోషం వ్యక్తం చేసిన పరిసర గ్రామ ప్రజలు



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం సుందరపూర్ గ్రామం నుండి శ్రీ మహాలింగేశ్వర స్వామి వారి ఆలయం వరకు భక్తులకు మరియు గ్రామ ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఉండడంతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి మరియు గ్రామస్తులు రోడ్డు బాగుకోరకు మరమ్మతులు కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గత నెలలో సుమారు రెండున్నర కిలోమీటర్ల రోడ్డుకు 5లక్షలతో మరమ్మతులు చేయించి మొరం పోయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని గ్రామ ప్రజల కోరిక మేరకు ఒకసారి ఆలయాన్ని సందర్శించి,పూర్తి చేసిన రోడ్డును పరిశీలించాల్సిందిగా మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి కోరడంతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఈరోజు ఆదివారం ఉదయం సుందరాపూర్ గ్రామాన్ని మరియు మహాలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ఘనస్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి,నాతో నడుస్తున్న నాయకులకు ప్రజలందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు, పల్లెల అభివృద్ధికి నా వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా యారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఇంతటి పవిత్ర పుణ్యక్షేత్రానికి ప్రభుత్వం నుండి ఎటువంటి నిధులు రాకున్నా తన సొంత నిధులతో రోడ్డును బాగు చేయించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి మేమంతా రుణపడి ఉంటామని భగవంతుడు వారికి ఎల్లప్పుడూ తోడు ఉండాలని వారు మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బాగుకోరాకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుందరాపూర్ సర్పంచ్ భారతి రవీందర్,కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,భైర్ఖాన్ పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్, మాజీ సర్పంచులు,శేఖర్ పంతులు, ఆంజనేయులు యాదవ్,జంగయ్య,మాజీ ఎంపిటిసి కోటేశ్వర్, ఉప సర్పంచులు యారం రామ్ రెడ్డి,నరేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మన్మధ రెడ్డి,నాయకులు పల్లటి క్రిష్ణయ్య,వేములనర్వ మల్లేష్, మురళి, సుందరపూర్ గ్రామ పెద్దలు వార్డు సభ్యులు, మండల బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## వడ్డేపల్లి పోచమ్మ తల్లి బోనాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** వడ్డేపల్లిలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని దాస్యం వినయ్ భాస్కర్, దాస్యం అభినవ్ భాస్కర్ కుటుంబ సమేతంగా పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న దాస్యం కుటుంబ సభ్యులకు ఆలయ నిర్వాహకులు, స్థానికులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు మంచి పంటలు పండాలని ఆయన ఆకాంక్షించారు.

బోనాల పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంతో, ఆధ్యాత్మిక విశ్వాసాలతో ముడిపడి ఉన్న గొప్ప సాంప్రదాయ పండుగ అని దాస్యం కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుతూ భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలను నిర్వహించడం మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనానికి నిదర్శనమన్నారు.

వడ్డేపల్లిలో పోచమ్మ తల్లి బోనాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లను ఆయన అభినందించారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరిస్తున్న స్థానికులు, భక్తులు, ఆలయ నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పోచమ్మ తల్లి దీవెనలు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, ఆనందం, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.

## అస్తవ్యస్తంగా మారిన పార్కులను పరిశీలించి పడకేసిన పారిశుద్ధ్యంపై నిరసన తెలిపిన బిఆరెస్ నేతలు



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** కొత్తకోట మండల కేంద్రంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ వెయ్యి రోజుల నిర్లక్ష్య పాలనలో భాగంగా ఆదివారం పట్టణంలోని అస్తవ్యస్తంగా మారిన ఎనిమిది పార్కులను అక్కడ అస్తవ్యస్తంగా మారి ఎండిపోయిన మొక్కలను బిఆరెస్ నాయకులు పరిశీలించి నిరసన తెలిపారు. అదేవిధంగా పార్కుల వద్ద మురికి కాలువల వద్ద అస్తవ్యస్తంగా మారిన పారిశుద్ధ్యన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ పరిశుభ్రతపై పాలకమండలి కమిషనర్ పారిశుద్ధ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని మాజీ జడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నారమన్ అయ్యన్న,4వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఎరుకలి తిరుపతయ్య,మాజీ కౌన్సిలర్లు సంధ్య చింతలపల్లి రవీందర్ రెడ్డి,ఖాజా మైనోద్దిన్ లు పాల్గొని నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న మున్సిపల్ పాలకమండలి ఏర్పాటై ఏడు నెలలు కావస్తున్న పట్టణ పరిశుభ్రతపై శ్రద్ధ లేదని పరిసరాల శుభ్రత సరిగా లేనందుకు పట్టణంలోని వివిధ వార్డులలో ప్రజలు సీజనల్ వ్యాధులతో పాటు నిరుపేదలకు శాపంగా మారిన డెంగ్యూ జ్వరంతో వనపర్తి జిల్లా కేంద్రంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స పొంది వేలాది రూపాయల ఖర్చు పెట్టుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు.ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో పాటు కొత్తకోట మున్సిపల్ పాలకమండలి పట్టణంలో ఏర్పాటు చేసిన 8 పార్కులను మెయింటెనెన్స్ చేసి పట్టణ పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 4,5,6 వార్డు లలో గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి నేషనల్ హెల్త్ స్కీం ద్వారా 20 లక్షలు సాధించి హెల్త్ సబ్ సెంటర్ ను నిర్మించి 90 శాతం పనులు పూర్తి చేయించారని 10 శాతం పనులను 2 లక్షలు కేటాయిస్తే హెల్త్ సబ్ సెంటర్ అందుబాటులోకి వస్తుందని ఈ విషయంపై ఎమ్మెల్యే జీఎంఆర్, ప్రస్తుత పాలకమండలి ప్రత్యేక శ్రద్ధ వహించి నిధులు కేటాయించి హెల్త్ సబ్ సెంటర్-సిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులతో పాటు ఆలన్న యువసేన నాయకులు రాంబాబు, రాజు, గోపాల్, నందు, నవీన్, రాకేష్, చంటి, రాములు, ఆనోకు తదితరులు పాల్గొన్నారు.